తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# శ్రీదుర్గాదేవి అలంకారంలో సూళ్లూరుపేట శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి



సూళ్లూరుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాతా పరమేశ్వరిదేవి ఆలయంలో శరన్నవరాత్రులలో భాగంగా అమ్మణ్ణి ఆదివారం శ్రీదుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మణ్ణి మూల విరాట్‌కు ముత్యాల చీరతో ప్రత్యేకంగా అలంకరించారు. అలంకారానికి ఉభయకర్తలుగా గంగిశెట్టి సాయికుమార్, చండీయాగానికి ఉభయకర్తలుగా దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు వ్యవహరించారు. ఒంగోలుకు చెందిన శ్రీనళిని ప్రియ నృత్య నికేతన్ వారిచే శ్రీచెంగాళమ్మ చరిత్ర నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ రూపకం భక్తజనులను ఆకట్టుకుంది. అలాగే సూళ్లూరు, నాగరాజపురం ప్రాంతాల నుంచి అమ్మణ్ణికి సారె సమర్పించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అమ్మణ్ణిని దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# దుర్గాదేవి అలంకరణలో ముత్యాలమ్మ



చిల్లకూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త : తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం మూలవిరాట్‌కు అభిషేకాలు, చండీ పారాయణం, చండీ హోమం, నవగ్రహ జపం నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారు బంగారు చీర అలంకారంలో భక్తులు దర్శనమిచ్చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరీకరంగా అలంకరించారు. సాయంత్రం సహస్ర నామార్చన అనంతరం లక్ష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం దుర్గాదేవి అలంకరణలో పులి వాహనం పై కొలువుదిరి అమ్మవారు మాడా వీధిలో ఊరేగింపు నిర్వహించి తప్పెట్లు తాళాలుతో అంగరంగ వైభవంగా ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఊరగాలి గ్రామానికి చెందిన వేమారెడ్డి మురళి మోహన్ రెడ్డి వ్యవహరించారు. అదే విధంగా కలవకొండ గ్రామంలో కొండపై వెలసి ఉన్న శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో కూడా దేవి సరన్నవ రాత్రులు ఉత్సవాల్లో ఎనిమిదవ రోజు స్వామి అమ్మవార్లకు అభిషేకాలు సహస్ర నామకుంకుమార్చన అనంతరం దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయకర్తలుగా వరదరెడ్డి రామ్మోహన్ రెడ్డి, గిరిజ, ఎలాంటి ప్రభాకర్ రెడ్డి , సులోచనమ్మలు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రారెడ్డి, ఈఓ కె. నవీన్ కుమార్, కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు సాయి కృష్ణా రెడ్డి, ఉప్పల ప్రభాకర్ గౌడ, బాలు బాలాజీ, చేవూరు శ్రీనివాసులు, దొంతు వెంకటేశ్వర్లు, మారుబోయిన రామచంద్రయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వెంకటగిరిలో కోరలు చాస్తున్న... కాల్ మనీ వ్యాపారం!

**-మహిళల ఆభరణాలు,ఇంటి పత్రాలే తాకట్టు -నగదు సక్రమంగా చెల్లించకుంటే మహిళలపై కూడా దాడి చేయడమే -సామాన్య పేదలనే ఎంపిక చేసుకొని ఖాళీ కాగితాలపై సంతకాలు -జిల్లా పోలీస్ యంత్రాంగం కాల్‌మనీపై ఉక్కు పాదం మోపగలదా..**



వెంకటగిరిరూరల్ అక్టోబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా కాల్ మనీ వ్యావహారం వ్యాపారస్తుల గుండెల్లో దడ పుట్టిస్తుంటే, వెంకటగిరిలో మాత్రం నామ మాత్రంగా ఒకే కేసు కూడా నమోదు కాకపోవడం విశేషం. వెంకటగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాలల్లో అడుగడుగునా కాల్ మనీ వ్యాపారులు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి, పేద ప్రజల రక్తం జలగల్లా పీల్చి పిప్పిచేస్తున్న సంఘటనలు వెంకటగిరి ప్రాంతంలో అనేకం. అయితే ఇది పాత వ్యవహరమే అయినా, వెంకటగిరిలో కోత్తగా ఎక్స్‌ప్రెస్ వడ్డీ అనే వ్యాపారం జోరుగా సాగుతుంది. అసలు మాత్రం కట్టనవసరం లేదు, రోజు వడ్డీ కడితేచాలు. కొన్ని సంవత్సరాలుకు 50 వేలు అప్పు తీసుకోంటే, లక్షల రూపాయిలు అసలు చెల్లించే కొత్త వ్యాపారం ఇది. అంతే కాదు వెంకటగిరి టౌవున్‌లో ప్రతి సందులో ప్రతి వీధిలో ఎక్స్‌ప్రెస్ వడ్డీ వ్యాపారస్తులు తమ దందాను కొనసాగిస్తున్నారు. అంతే కాదండోయ్ ప్రతిరోజు చిన్నబడ్డీ కొట్టులకు, బంక్‌లకు అప్పులు ఇచ్చి వందకు 10రూ నుంచి వారి అవసరాన్ని బట్టి 30 రూపాయిలు వడ్డీలు కూడా ముక్కుపిండి వసూలు చేస్తున్న సంఘటనలు వెంకటగిరి పట్టణంలో సర్వసాదరణం. చిన్న వ్యారస్తులు ఇంకా పెద్ద పెద్ద వారు కూడా తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగిస్తున్నారు. ఖాళీ ప్రాంసరీ నోట్‌లపై సంతకాలు చేయించుకొని, ఎక్స్‌ప్రెస్ వడ్డీ వ్యాపారులు తమ వద్ద ఉంచుకోని. సంవత్సరాలు గడిచే కొద్దీ వడ్డీల మీద వడ్డీలు, చక్ర వడ్డీ, బారు వడ్డీలు వేసి అప్పు తీసుకొన్నదానికంటే పది రేట్లు ఎక్కువ అయ్యే వరకు ఉండి, ఆ తర్వాత తమ తడఖా చూపి అప్పులను వసూలు చేసుకోవడం సర్వసాధారణంగా మారింది. అంతే కాదు మహిళల తాళి బోట్టులు సైతం లాక్కుంటున్నట్లు అభియోగాలు ఉన్నాయి. ఇంటి పత్రాలు, కూడా వదలడం లేదని అదే విధంగా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సరా మాములే. అంతే కాదు పీర్జాతీపేట,ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మరియు తదితర ప్రాంతా ల్లో ఉన్న కాల్ మనీ వ్యాపాస్తులు అధిక వడ్డీలు వసువులు చేయడమే కాకుండా అమ్మన భూతులు తిడుతుంటారని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాదు కొద్ది మందికి లాయర్ నోటీలు కూడా పంపించి బాధితులను భయాందోళనకు గురిచేస్తున్నారు. అదేవిధంగా పాతకోట, జెట్టిపాళెం, అంజనేయ గుడి సెంటర్,వెంకటేశ్వరప్యాలెస్ చింతగుంట, పట్టణంలో మెయిన్ సెంటర్‌లల్లో వ్యాపారం రోజు రోజుకి ఊపందుకుంటుంది. రాష్ట ప్రభుత్వం కాల్ మనీ వ్యాపారులకు 3లక్షలు అపరాధం, ఒక సంవత్సరం జైలు శిక్ష అని చట్టం రూపొందించింది. అయితే ఈ విషయం వెంకటగిరి పోలీసులు మాత్రం తమకు ఫిర్యాదులు వస్తేనే చర్యలు తీసుకోంటామాని అంటున్నారు. బాధితులు బయటికి వచ్చి తమ బాధలను చేప్పుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సామాన్య ప్రజల నుంచి చిన్న చిన్న ఉద్యోగులు సైతం వీరి చేతులల్లో చిక్కు కొని నరకం అనుభవిస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. జిల్లా అధికారులు పోలీసులు చొరవ తీసుకోని వెంకటగిరిలో జరుగుతున్న ఎక్స్‌ప్రెస్ వడ్డీ వ్యాపారం, కాల్ మనీ వ్యాపారంపై ఉక్కు పాదం మోపి బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# అశ్వంపై కల్కిదేవుడు

తిరుమల,అక్టోబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగాంతంలో శ్రీవేంకటేశ్వరుడు దుష్టశిక్షణకు,శిష్ట రక్షణకు కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ, ఖడ్గధారియై వస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. కలియుగ వైకుంఠంలో అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. ఆధ్యాత్మికంగా పరమాత్మే అశ్వం. శ్రీహరి యొక్క జ్ఞానావతారాల్లో హయగ్రీవతారమే మొదటిది. గుర్రంముఖం కలిగిన మూర్తి హయగ్రీవుడు. విద్యాదిదేవత. ఈ కారణలతోనూ స్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదట పెద్దశేషవాహనం, చివరగా అశ్వవాహనం ఓంకారానికి సంకేతమై కుండలినీ యోగంతో ప్రణవాన్ని చేరి, ఆనిందించే తత్త్వాని న్న ఈ బ్రహ్మోత్సవాలు కలిగిస్తున్నాయి. ఆదివారం రాత్రి స్వామివారు అశ్వంపై కూర్చుని తన వేగశక్తిని, బలశక్తినీ నిరూపిస్తుంటారు. వేగశక్తి అశ్వలక్షణం. సృష్టిలో యజ్ఞం తరువాత పుట్టిన జీవి గుర్రమే. తరువాతనే మిగిలిన జీవులు పుట్టాయి. చివరి వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు ,అర్చకులు పాల్గొన్నారు.





అశ్వవాహనంలో 6పేజీల రంగుల క్యాలండర్ ఆవిష్కరణ



బ్రహ్మోత్సవాల్లో చివరివాహనం అశ్వవాహనంలో టిటిడి అధికారులు

# స్వర్ణ రథంపై శేషాచలవాసుడు



బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం బంగారు రథంపై శ్రీనివాసుడు

తిరుమల,అక్టోబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి: కొండలరాయుడు... కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆదివారం ఉదయం బంగారు రథాన్ని వాహనంగా చేసుకుని ఉభయదేవేరులతో ప్రసన్న వదనంతో మాఢవీధుల్లో విహరించాడు. శ్రీదేవి(లక్ష్మీదేవి)సువర్ణమయి. ఆమే బంగారుకాగా ఆమెను భరించే స్వామివారు బంగారురథంలో ఊరేగడం ఎంతో ఆనందం. సప్తగిరుల్లో శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరగా ఆదివారం ఉదయం 7.15గంటలకు శ్రీదేవిభూదేవిసమేతుడై శ్రీమలయప్ప స్వామి బంగారు తేరులో పయనిస్తూ భక్తుల్ని చల్లనిచూపులతో అనుగ్రహిం చాడు. బంగారు రథం ముందు దాసభక్తుల నృత్యాలు, కోలాటలు కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ తిరు మాఢవీధులలో కడు రమణీయంగా సూర్యోదయంవేళ స్వర్ణరథోత్సవాన్ని అదిరోహించి ఉభయదేవేరులతో కొలువైన శ్రీవారిని మహిళలు దర్శించుకుని స్వయంగా స్వర్ణరథాన్ని లాగారు. బంగారం మహాశక్తివంతమైన లోహం.స్వామివారికి కృష్ణావతారంలో దారుకుడు సారధి, శైబ్య, సుగ్రీవ, మేఘపుష్ప, వలాహకాలనేవినాలుగుగుర్రాలు.శ్రీవారి ఇల్లు ఆనందనిలయం బంగారం,ఇల్లాలు బంగారం,ఇంట పాత్రలు బంగారువి. సింహాసనం బంగారుది.కావున స్వర్ణరథం శ్రీనివాసుడికి అత్యంత ప్రీతిపాత్రమైనది. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల లక్ష్మీదేవి కరుణతో బంగారు, మణులు, సంపదలు, భోగభాగ్యాలు,భూదేవి కరుణతో సమస్త ధాన్యాలు, శ్రీవారి కరుణతో సర్వశుభాలు,సుఖాలు చేకూరుతాయి. స్వర్ణ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి జఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, ఏపిఆర్ఒనీలిమ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

# ఆటల్లో ఆడినా... ఓడినా రికార్డుల్లో ఉంటారు

## పర్యాటకశాఖ మంత్రి రోజా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రోజా

నగరి, అక్టోబరు 22 ప్రభాతవార్త: క్రీడా రంగంలో ప్రతి ఒక్కరు ఆటల్లో ఆడినా, ఓడినా రికార్డుల్లో ఉంటారని, కానీ తప్పులను సరిద్దుకుని గెలిస్తేనే చరిత్రలో ఉంటారని మంత్రి రోజా తెలిపారు. నగరి పట్టణంలోని కేవీకే గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి జూనియర్ అండర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆదివారం ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వలన పది మందికి స్ఫూర్తిగా నిలిచే అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజూనియర్ అంతర్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలను తొలి సారిగా నగరిలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు అందరూ కూడా చాలా ఉత్సాహంగా పోటీ పడటానికి రెడీగా ఉన్నారని అర్థమవుతుందని తెలిపారు. పిల్లలకి నేను ఒకటే చెప్పగలనని, లైఫ్‌లోఅయినా ఎడ్యుకేషన్ అయినా కూడా మీరు విజయం సాధించడానికి కృషి చేస్తూ ఉండాలని, ఒకసారి మిస్సైందని మనకి వెనక్కి వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ రోజు సక్సెస్‌ఫుల్‌గా ఉన్న వాళ్లు అప్పుడప్పుడూ ఓడిపోయి, ఓడిపోవడానికి కారణాలు తెలుసుకుని రెట్టించిన ఉత్సాహంతో ఆ తప్పులను సరిదిద్దుకుని ముందుకు వెళ్లితే ప్రతి ఒక్కరు కూడా విజయం తప్పకుండా సాధిస్తారని తెలిపారు. యువతికి చదువు, క్రీడలు రెండు కూడా చాలా ముఖ్యమని అన్నారు. స్పోర్ట్స్‌ను ఎన్నడూ ఎంకరేజ్ చేస్తూ ఉంటానని, ఈ స్పోర్ట్స్ వల్ల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. క్రీడాకారులు ఇలా వేరే వేరే జిల్లాలకు వెళ్లి ఆడటం వల్ల ఎంతో మంది పరిచయం అవుతారని, కేరింగ్, షేరింగ్‌లతో గెలుపోటములు కూడా మీరు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు. యువత ఇంట్లో చెడిపోతారని వత్తిడులు తట్టుకోలేక డ్రిపెషన్‌లోకి వెళ్ళడం, సూసైడ్ చేసుకోవడం అనేది మనం చూస్తున్నామని, ఇలాంటి పరిస్థితి పోవాలంటే క్రీడలు ఒక్కటే సరైన పరిష్కారమని అన్నారు. క్రీడాకారులుగా మీరందరూ ట్రై చేస్తే పోయేది ఏమీ ఉండదని పోరాడితే పోయేదేమీ లేదు కాబట్టి గెలవడానికి ప్రయత్నించండి రెడీగా ఉన్నారా.. అంటూ ఒకే ఆల్‌ది బెస్ట్ చెప్పి ఉత్సాహపరచారు. సమావేశంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'సంఘమిత్ర'ల చేతివాటం... పొదుపు సంఘాలకు శాపం..!

**-విచారణ.. తూతూ మంత్రం..? - అందని ఋణాలతో పేద మహిళలకు అవస్థలు**



సత్యవేడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త : పొదుపు సంఘాల సంఘమిత్రాల చేతి వాటం.. మహిళా సంఘాల ఉనికికే ప్రమాదంగా మారింది. నెలనెలా అష్టకష్టాలు పడి రుణాల చెల్లింపుల సొమ్మును సక్రమంగా సంఘమిత్రాల చేతికిఇస్తే వారు క్షణాల్లో మింగేస్తున్నారు. కొన్ని సంఘాలకు శఠకోపం పెట్టే సంఘమిత్రాలపై ఫిర్యాదులు వచ్చినా చర్యలు నామమాత్రమే. ఈపరిస్థితి సత్యవేడు మండలంలో ఎక్కువగా ఉంది. దీనికి తోడు జరిగిన అవకతవకలను ఎవరైనా వెలుగులోకి తీసుకుని వస్తే, అట్టి వారిపై బెదిరింపులు శాపనార్థాలు ఇక్కడ ఎక్కువే. సాక్ష్యాత్తు స్థానిక ఎమ్మెల్యే ఆదిమూలం వద్ద ఓ సంఘమిత్ర చేసిన అవకతవకలను రికార్డులు మూలంగా తేల్చి అవతవకలు జరిగిందని గుర్తించినా ఒక్కరూపాయి కూడా రికవరీ కాకపోగా ఆసంఘాలకు కొత్త రుణాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. సంఘమిత్రాల చేతివాటం ఇలా ఉంది. మల్లవారి పాళ్యెం వెస్ట్‌లో అక్కడి సంఘమిత్రాపై ఫిర్యాదులు రావడం..ఎమ్మెల్యే ఆదేశాలతో విచా రణ చేసినప్పటికి సుమారు రూ॥6 లక్షల రికవరీ విషయం అటకెక్కించారు. మల్లవారి పాళెంలో మోసపోయిన సంఘాలకు మండల స్థాయి ప్రజా ప్రతినిధి నేను దగ్గరుండి చక్కదిద్దుతానని ఇచ్చిన హామి నాలుగైదు మాసాలు గడిచిపోయింది. ఇక ఇరుగుళంలో కూడా కొన్ని సంఘాల్లో అక్కడి సంఘమిత్ర చేతివాటం చూపి రూ॥3.50 లక్షలు మింగేశారని తేలినప్పటికి వెలుగు అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇరుగుళం వాసులు గగ్గోలు పెడుతున్నారు. కూతవేటు దూరంలో ఉన్న ఎంపిపికి ఈవిష యంపై ఫిర్యాదు చేసినా స్పందన లేదు. ఇదిలా ఉండగా రాజగోపాలపురంలో అక్కడి సంఘమిత్ర ఏకంగా రూ॥ 3.50 లక్షలు మింగేసింది. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయం వెలుగు చూడటంతో గుట్టుచప్పుడు కాకుండా ఆసంఘమిత్ర రూ॥3.50 లక్షలను జమ చేసింది. అక్కడ సంఘమిత్ర చేతివాటం పక్కాగా దొరికినా వెలుగు అధికారిణి మాత్రం చూస్తాం..చర్యలు తీసుకుంటామని చెప్పి అక్కడ నుండి బయటకు వచ్చేశారు. ఇక అదే పంచాయితీలోనూ కొన్ని సంఘా ల్లో కూడా సంఘమిత్ర చేతివాటం చూపిందని ఫిర్యాదులు వస్తున్నాయి. ఇదిలా ఉండగా ఆసంఘమిత్రాకి ఓ మండల స్థాయి మహిళా ప్రజా ప్రతినిధి వత్తాసు పలుకుతూ..ఆమె మా మనిషి మళ్ళీ చూస్తాం అని చెప్పడంతో వెలుగు అధికారులు మాకెందుకు ఈ తలనొప్పి అంటూ చర్యలు తీసుకునే విషయంలో మీనమేషాలు లెక్కిస్తున్నట్లు సమాచారం. ఇక పక్కనే ఉన్న ఓబుల్‌రాజు కండ్రిగలో కూడా సంఘమిత్ర చేతివాటం చూపి సుమారు రూ॥10 లక్షలు శ్రీనిధి, ఉన్నతి చెల్లింపులో స్వాహ చేసిందని వెలుగు చూసింది. సంఘ మిత్రాల ద్వారా మోసపోయిన సంఘం సభ్యులు మాత్రం..ఈసారి రండి ఓటుకు..మాసత్తా చూపుతామని బహిరంగ ప్రకటన చేయడం కూడా జరిగింది. దీనికి తోడు కొత్తగా సంఘాల ఏర్పాటులోనూ మండలంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇక షారా మాములేగా వెలుగు అధికారులు మాకు సిసిల కొరత, ఏరియా కోఆర్డినేటలు లేరు అంటూ సర్ధుకుపోవడం ఇక్కడ ఎక్కువగా జరుగుతోంది. అవకతవకలపై ఇచ్చిన ఫిర్యాదు ఏమైందంటూ ఎవరైనా ప్రశ్నిస్తే..కొద్దిగా మతిమరుపు ఎక్కువ.. చూస్తున్నాం.. ఏ సంఘమిత్రాను తొలగించాలన్నా మాకు పెద్ద సమస్య అంటూ ఇక్కడి వెలుగు అధికారులు చెప్పడం పరిపాటగా జరుగుతున్న ఒతంతుగా మారింది.

**తొలగింపు మాచేతుల్లో లేదు : ఏపిఎం స్వర్ణలత**

తమ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అవకతవకలను పాల్పడితే తొలగించే అధికారం మాకు ఉందని, అయితే సంఘం మిత్రాల విషయంలో తమది ప్రేక్షక పాత్రేనని సత్యవేడు మండల ఏపిఎం స్వర్ణలత వివరణ ఇచ్చారు. సంఘ మిత్రాలు చేతివాటం ప్రదర్శించిన విషయం వాస్తవమేనని ఆమె తెలిపారు. సంఘమిత్రాల తొలగింపు వ్యవహారం పూర్తిగా ఆయా సంఘాలమీదే ఆధారపడి ఉంటుందన్నారు. సంఘాల సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకుని అత్యధిక మెజార్టీతో సంఘమిత్రాలను తొలగించడానికి ముందుకు వస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## కాణిపాకం ఆలయానికి రెండు నాటు దూడలు విరాళం



కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారికి ఓ భక్తుడు ఆదివారం రెండు దేశీయ(నాటు) దూడలను విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన దయానా ఫౌండేషన్ రఘు గురూజీ మిత్రబృందం రెండు దేశీయ దూడలను దేవస్థానంకు విరాళంగా అందజేశారు. అలాగే వాటి పోషణకోసపం 20 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. వీటిని ఆలయ ఈఓ వెంకటేశుకు అందజేశారు. దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి,సూపరెండెంట్ రంగస్వామి, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తవణంపల్లె, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే వుంటాయి. తను చదువుకునే రోజులు...చేసే అల్లరి, చిలిపి పనులు...వారితో కలసి ఆడిన ఆటలు...అవన్నీ మధురమైన క్షణాలు. మళ్ళీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 20 ఏళ్ల తరువాత ఆదివారం కలుసుకుని ఆనందంగా గడిపారు మండలంలోని తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. 2003 -04 బ్యాచ్ పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తరువాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఆబ్యాచ్‌కు చెందిన విద్యార్థులు గల్లా భరత్ కుమార్ అతని బ్యాచ్ మేట్స్ చొరవతో వాట్సప్ వేదికగా గత కొద్ది రోజుల నుండి మిత్రులందరూ ఒకరికొకరు పరిచయం చేసుకుని కార్యక్రమానికి ఆహ్వానించి దిగ్విజయంగా నిర్వహించారు. కార్యమ్రానికి హాజరై ఒకరినొకరు కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను తలచుకుంటూ సందడి చేశారు. అనంతరం విందు భోజనాలను ఆరగించారు.

## ఓంశక్తి ఆలయంలో నవరాత్రి సందర్భంగా వస్త్రదానం



నగరి, అక్టోబరు 22 ప్రభాతవార్త:
నగరి పట్టణంలో వెలసిన మేల్ మరువత్తూరు ఆదిపరాశక్తి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సహపంక్తి భోజన కార్యక్రమం, వస్త్రదానం భారీ ఎత్తున జరిగింది. బాటసారులకు పేదవారికి స్థానిక భక్తులకు తిరుమల వెళ్ల పాదచారులకు అందరికి కూడా సహపంక్తి భోజన కార్యక్రమం సుమారు 700 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా వయోవృద్ధులు వికలాంగులు 108 మందికి వస్త్రదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు ఎం.సరోజమ్మ, వెంకటరత్నంనాయుడు కుటుంబ సభ్యులు హరినాయుడు, శాంతి, రవిచంద్రన్, డా. మంజుల, రవిబాబు, బాబు, రమేష్, కన్నప్ప, సుశీలమ్మ, లతా అయ్యప్ప, పాల్గొన్నారు.

## అలరించిన మిమిక్రీ శివారెడ్డి ప్రదర్శన



పుంగనూరు,అక్టోబర్ 22 ప్రభాతవార్త :
మండలానికి చెందిన చదళ్ళలో శ్రీసప్తమాతృకసమేత శ్రీచౌడేశ్వరమ్మ ఆలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా నటుడు, మిమిక్రీ ఆరిస్టు శివారెడ్డి ప్రదర్శన ప్రజలను అలరించింది. ఆదివారం రాత్రి చదళ్ళలో ఆలయధర్మకర్త వేణుగోపాల్‌రెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈప్రదర్శన తిలకించడానికి పట్టణం నుంచి పెద్దఎత్తున ప్రజలు ఆటోలలో బస్సులలో తరలివచ్చారు. ఆదివారం ఉదయం నుంచి అమ్మవారి ఆలయంలో హోమాదిక్రతువులను ట్రస్టు ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారి మూల విరాట్టునకు మహిషాసురమర్ధిని అలంకరణ నిర్వహించారు. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దశాబ్దంగా భక్తిశ్రద్దలతో అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని,ఏ ఏడాదికి ఆయేడాది ద్విగుణీకృతంగా దసరా ఉత్సవ వైభవంగా ఉంటుందన్నారు. శివారెడ్డి ప్రదర్శన ఉంటుందని ముందస్తుగానే తెలియడంలో పట్టణంతో పాటూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది జనంతో ప్రదర్శనాస్థలం క్రిక్కిరిసిపోయింది.ట్రస్టు కార్యదర్శి శివారెడ్డి అధ్వర్యంలో ప్రజలకు అన్నప్రసాద సదుపాయాలు కల్పించారు. రాత్రివరకు జరిగిన ఆద్యంతమూ ప్రజలను ఆకట్టుకుంది..

## చెరువులోపడి గొర్రెలకాపరి మృతి

పుంగనూరు,అక్టోబర్ 22 ప్రభాతవార్త :
మండలంలోని చదళ్ళగ్రామానికి చెందిన చదళ్ళచెరువులో ప్రమాదవశాత్తు పడి గొర్రెలకాపరి ఆదివారం మధ్యాహ్నం మృతిచెందారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందన ఎనభై ఏళ్ళ కృష్ణప్ప ఉదయం నుంచి యదధావిధిగా గొర్రెలను తరలించుకు వెళ్ళాడు.ఈక్రమంలో మధ్యాహ్నం అతను చదళ్ళ చెరువులోనికి దిగి మునిగిపోయాడు. దూరం నుంచి ఈవిషయాన్ని గమనించిన స్థానికులు సాయానికి ప్రయత్నం చేసేలోగా అతను పూర్తిగా నీటిలో మునిగిపోయాడు. ఎంతసేపు గాలించినా లాభం లేకపోవడంతో పుంగనూరు అగ్నిమాపక కేంద్రాధికారి సుబ్బరాజుకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆయన సిబ్బందితో చెరువులో తీవ్రంగాశ్రమించి ఎట్టకేలకు కృష్ణప్ప మృతదేహాన్ని వెలికితీసి,రెవిన్యూ సిబ్బందికి అప్పగించారు. మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు.

## దసరా పురష్కరించుకుని భగవద్గీత పై ప్రచారం



వెదురుకుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
దసరా పండుగ పురష్కరించుకుని ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో భగవద్గీత పై ప్రచారం నిర్వహించారు. మండలంలోని వెదురుకుప్పం, బ్రాహ్మణపల్లె, గొల్లపల్లె గ్రామాల్లో హిందూ జ్ఞాన వేదిక సభ్యులు ప్రజలకు భగవద్గీత పై ప్రచారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశ అంటే పది అని ర అంటే నశింపజేయడం అని అర్థం అన్నారు. ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింపజేయడం అంటేమొత్తం పది ఇంద్రియాలను జయించడమే దసరా పండుగా అర్థమని వివరించారు. ప్రజలు భగవద్గీత అంశాలను తెలుసుకుని మంచి మార్గంలో నడవంతో పాటు నడిపించాలనిచూచించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు సభ్యులు అశోక బాబు,బాలాజీ, ఏడు కొండలు,ఝాన్సీ, వాణిశ్రీ, హేమతేజస్వీ, చరణ్ తేజ, సాయిప్రణవి, దిలీప్, అన్నపూర్ణ, విమలమ్మ, రేణుకాదేవి, ధర్మేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీకాళికాదేవి ఆలయంలో వైభవంగా మహాచండీయాగం



కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
కాణిపాకం గ్రామ పొలిమేర్లలో వెలసిన గ్రామ దేవత శ్రీకాళికాదేవి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహా చండీయాగంను అత్యంత వైభవోపేంగా నిర్వహించారు. ఆలయంలో ఈనెల 15 నుండి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈమేరకు ఉదయం ఆలయంలో వంశపారంపర్య ధర్మకర్త, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి చంద్రకళ దంపతుల ఆధ్వర్యంలో అర్చకులు అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి విశేషాలంకారం నిర్వహించారు. అలాగే ఆలయ ప్రాంగణంలో రుత్వికులచే మహా చండీయాగంను వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రుత్వికులు మహా చండీయాగంను శాస్త్రోక్తంగా నిర్వహించి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు,కాణిపాకం పరిసర గ్రామస్థుల పాటు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న ఏపీ హైకోర్టు జడ్జి



కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ డి.వెంకట రమణ ఆదివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, సూపరెండెంట్ కోదండపాణి, జిల్లా కోర్టు జడ్జిలు, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళికాదేవికు గణపయ్య పట్టువస్త్రసాల బహూకరణ



కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
కాణిపాకం గ్రామ దేవత శ్రీకాళికాదేవి దేవస్థానంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం తరపున ఆదివారం అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈమేరకు కాణిపాకం ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు దంపతులు, ఆలయ అధికారులు, అర్చకులు ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. నూతన పట్టు వస్త్రాలను వారు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త, స్థానిక సర్పంచ్ కెఎస్.శాంతిసాగర్‌రెడ్డి చంద్రకళ దంపతులకు అందజేయగా అర్చకులు అమ్మవారికి అలంకరించి ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం దేవస్థానం తరపున కాణిపాకం ఆలయ ఛైర్మన్, ఈఓ దంపతులకు అమ్మవారి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## ఆలయ భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు : సిఐ కృష్ణారెడ్డి

-బోయకొండపై పెరిగిన పోలీసు నిఘా



బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 22 ప్రభాతవార్త :
శక్తిక్షేత్రం బోయకొండతో పాటు ఆలయానికి వచ్చే యాత్రీకుల భద్రతకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు పుంగనూరు రూరల్ (చౌడేపల్లి) సిఐ ఎం.కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం బోయకొండపై గల పోలీస్ ఔట్ పోస్టును ఆయన తనిఖీ చేసారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదుగా బోయకొండ ఆలయ భద్రతా భవనాన్ని ప్రారంభించారనీ, ఇందుకోసం ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు, 4గురు కానిస్టేబుళ్ళను నియమించడం జరిగిందన్నారు. కొండపై అడుగడుగునా సిసి కెమరాలు అమర్చారనీ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వ కుండా బందోబస్తును కట్టుదిట్టం చేశామన్నారు. యాత్రీకులు పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు.

## అక్కంపేటలో బాబుతో నేను



తడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
తడ మండలం గ్రద్దగుంట పంచాయతీ పరిధిలోని అక్కంపేటలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నాయకులు బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి దుకాణాల వద్దకు వెళ్లి కరపత్రాలు పంచారు. చంద్రబాబునాయుడును అరెస్టు చేయడం అన్యాయమని, వివిధ రకాలుగా వేధిస్తూ ఆయనకు బెయిల్ మంజూరు చేయడం లేదని మండల టిడిపి అధ్యక్షుడు కామిరెడ్డి మురళీరెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలతో పాటు టిడిపి సానుభూతిపరులు, ముఖ్యంగా యువత, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## తడలో నా మట్టి నా దేశం కార్యక్రమం



తడ, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
తడ మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్రప్రభుత్వ యువజన సర్వీసు, తిరుపతి నెహ్రూ యువకేంద్రం, స్వచ్ఛత్ ఫౌండేషన్, మండల అధికారులు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నా మట్టి నా దేశం కలశ యాత్రలో భాగంగా దేశభక్తి గీతాలు ఆలపిస్తూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకున్నారు. తడ బజారు, బస్టాండులలో మేళతాళాలతో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంఎం రావు, తడ ఎంపిడిఓ అమోస్‌బాబు, ఎంపిపి కొళవి రఘురెడ్డి, ఉప ఎంపిపి కుప్పంపాటి వెంకటేష్, తడకండ్రిగ ఉపసర్పంచ్ ఆఫ్రిది, సిసిఆర్ జెఎస్ సభ్యులు గుత్తి త్యాగరాజుతో పాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై దాడి ముగ్గురు అరెస్టు

వెదురుకుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
పేకాట స్థావరం పై దాడి చేసి ముగ్గరిని అరెస్టు చేసినన్నట్లు ఎస్ఐ రమేష్ బాబు ఆదివారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి .... మండలంలోని జక్కదొన పంచాయితీ పరిధిలో పేకాట స్థావరాల పై దాడి చేసిముగ్గరినిఅరెస్టుచేసి19,500 రూపాయాలు నగదు స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు శ్రీరంగరాజపురం మండలంకు చెందిన ఇద్దరు. పెనుమూరు మండలంకు చెందిన ఒకరిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారైన్నట్లు తెలిపారు. జూదరుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాంతార అలంకరణలో శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు



కుప్పంరూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
దసరా శరన్నవ రాత్రుల నేపథ్యంలో కుప్పంలోని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు భక్తులకు కాంతార అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ అలంకరణ చూసేందుకు మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పట్టణంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## శ్యామసుందరపురంలో తాగునీటి సమస్య పరిష్కరించండి

కోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
మేజర్ పంచాయతీ కోటలో మంచినీటి సమస్య తీవ్ర రూపం దాల్చిందని కోట ఎంపిటిసి సభ్యులు, కోట పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ షంషుద్దిన్, 6వ వార్డు ప్రతినిధి బాబు చెప్పారు. వారు ఆదివారం శ్యామసుందరపురంలో వాటర్ ట్యాంకు వద్ద గేట్‌వాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా షంషుద్దిన్ విలేఖరులతో మాట్లాడుతూ వారంరోజులు నుంచి శ్యామసుందరపురంలో ఒక ప్రాంతానికే నీటి సరఫరా జరుగుతుందని, మరో ప్రాంతానికి నీటి సరఫరా జరగడం లేదన్నారు. గేటువాల్ రిపేరు గురించి పంచాయతీ అధికారులకు తెలియజేసినా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే శ్యామసుందరపురం ప్రజలతో కలిసి పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. పంచాయతీకి ఆదాయం వచ్చే వనరులను విస్మరిస్తున్నారని చెప్పారు.

## ప్రభుత్వం దృష్టికి ఎండియు ఆపరేటర్ల సమస్యలు తీసుకెళ్తా

– రాష్ట్ర ఎండియు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కిషోర్

కోట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఎండియు ఆపరేటర్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని రాష్ట్ర ఎండియు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కూచేటి కిషోర్ చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని చిట్టేడు గ్రామంలో కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల ఎండియు ఆపరేటర్ల సమావేశం ఈ ప్రాంత ఎండియు ఆపరేటర్ల అధ్యక్షులు ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎండియు ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండియు ఆపరేటర్లు వినియోగదారుల నుంచి రెండవ వేలిముద్ర వేసే విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యలన్నిం టిపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తామని ఆయన తెలిపారు

## లలితమ్మ భాస్కర రావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా సేవలు

-సీఈఓ సీతారామనాయుడు

బాలాయపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
చగణం లలితమ్మ భాస్కర్ రావు మెమొరీ ట్రస్ట్ ద్వారా విరివిగా సేవలందిస్తున్నట్లు ట్రస్ట్ సిఈవో సీతారామ నాయుడు తెలిపారు. బాలాయపల్లిలో చాగనం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ద్వారా లలితమ్మ కంటి వెలుగు కార్యక్రమాన్ని జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. బాలాయపల్లి ఐ ఫ్రీ మెడికల్ క్యాంప్ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయలో ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. ఉచితంగా కంటి అద్దములు ఇస్తామన్నారు. మొబైల్ దయాగ్నొస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శ్రీకాళహస్తి మండలం రెడ్డిపల్లి గ్రామంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇంకా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. బాలాయపల్లిలో 170 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నవ కాంత్, నరసింహ సుదర్శన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భవనంలో మద్య దుకాణం...అడ్డుకున్న గ్రామస్తులు

బాలాయపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



వంండలంలోని మేల్చూరు గ్రామానికి మంజూరైన ప్రభుత్వ మద్యం దుకాణాన్ని ఉద్యానవన శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు సిబ్బంది సిద్ధం కాగా గ్రామస్తులు అడ్డుకున్నారు. మేల్చూరు గ్రామం కొత్తగా ప్రభుత్వ మద్యం దుకాణం మంజూరు అయింది. మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు భవనం అందుబాటులో లేకపోవడంతో మద్యం స్టాక్‌ను అర్టికల్చర్ వాహనంలో సేల్స్ సిబ్బంది దించారు. మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు భవనం లేకుండా ఎలా మంజూరు చేస్తారని గ్రామస్తులు మండూరు మండిపడ్డారు. ఉద్యానవన శాఖ కార్యాలయంలో బ్రాందీ షాపులు పెడితే ఇక రైతులు అక్కడికి ఎలా వెళ్తారని ఆగ్రహించారు. ప్రభుత్వం భవనంలో మద్యం దుకాణాన్ని పెడితే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## హోం మంత్రి అమిత్ షా జన్మదిన వేడుకులు

గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ సెంటర్ వద్ద హీరా బెన్ మాతాజీ గ్లోబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశ హోం మంత్రి అమిత్ షా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కంకణాల పెంచలనాయుడు కట్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. అనంతరం పేదలకు దుప్పట్లు చీరలు, ఆహార ప్యాకెట్లు అందజేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై బాలిక మృతి



చిల్లకూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
మనస్థాపానికి గురై బాలిక మృతి చెందిన సంఘటన చిల్లకూరు మండలంలోని మిక్స్ కాలనీలో సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీస్‌ల కథనం మేరకు చిల్లకూరులోని మిక్స్ కాలనీకి చెందిన కొల్లపూడి భార్గవి (16) స్థానిక జడ్పి ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుకుంటుందన్నారు. దసరా సెలవులు కావడంతో బాలిక ఇంటి వద్దనే ఉంటుంది. దీంతో బాలిక తండ్రి ట్యూషన్‌కి వెళ్ళమని మందలించాడని అన్నారు. ఆయన పనులు నిమిత్తం గూడూరులోని ఒప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇంటికి వచ్చే సరికి బాలిక ఫ్యాన్‌కు తాడుతో ఉరివేసుకుని వేలాడుతుందన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు గూడూరు స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. దీంతోమిక్స్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి : కమిషనర్

వెంకటగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానికులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య కోరారు. పట్టణంలో జరుగుతున్న పార్సిల్ జిల్లాలను ఆయన పరిశీలించారు. టీ దుకాణాల వద్దకు వెళ్లి వీధిలో టీ కప్పులు వేయించరాదని యాజమానులకు సూచించారు. డస్ట్ బిన్లలోనే చెత్తా చెదారం వేయాలని కోరారు. మున్సిపాలిటీ సిబ్బంది ప్రతి ఇంటి వద్దకు వస్తారని ఇళ్లల్లో ఉన్నారు. చెత్తను వారికి అందించాలని కోరారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరూ సహకరించాలని తెలిపారు.

## ప్రజల హృదయాల్లో చంద్రబాబు

కోట,అక్టోబర్ 22 ప్రభాతవార్త :
ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు బహిరంగ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షెక్.జలీల్‌అహ్మద్ చెప్పారు. ఆయన ఆదివారం కోటలో కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో చంద్రబాబు ఉన్నారని పేర్కొన్నారు. నేను జైలులో లేను.. మీ అందరి గుండెల్లో ఉన్నా ఉవ్వెత్తున్న ఎగసిపడుతున్న ప్రజా చైతన్యంతో ఉన్నా విధ్వంస పాలనను అంతం చేయాలని మీ సంకల్పంలో ఉన్న ప్రజలే నా కుటుంబం జైలు గోడల మధ్య కూర్చొని ఆలోచిస్తూ ఉంటే 45 ఏళ్ల నా ప్రజా జీవితం కళ్ల ముందు కదలాడుతోందన్నాని చెప్పారు. మాజీ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ అందించే కార్యచరణ ప్రణాళికతో పాటు సొంతంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా క్యాక్రమాలు రూపొందించుకొవాలన్నారు. ఈనెల 27 న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీంచి అక్రమాలు జరిగి ఉంటే అధికారుల దృష్టికి తీసకెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో కోట మండల పార్టీ అధ్యక్షులు, ఎం.సర్వోత్తమరెడ్డి,సీనియర్ నాయకులు, ,వెంకన్నపళెం సర్పంచ్ కొకర్ల మధుయాదవ్,ఎంపిటిసి సభ్యులు దార సురేష్ కోట ప్టటణ అధ్యక్షులు, షంషద్దీన్, బిసి సెల్ నాయకులు తీగల సురేష్‌బాబు కందలబాలకృష్ణయాదవ్, నాయుబ్ రసూల్,,తదితరులు పాల్గొన్నారు.

## బంగారు చీర అలంకారంలో ముత్యాలమ్మ



చిల్లకూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
తూర్పు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారుకి బంగారు చీర అలంకరించడం జరిగింది. అనంతరం సాయంత్రం లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆదాని కృష్ణ పట్టణం పోర్టు సిఈవో జగదీశ్వర రావు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనా రెడ్డి, ఈవో నవీన్ కుమార్ , కమిటీ సభ్యులు దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, దువ్వూరు సాయి కృష్ణా రెడ్డి, ఉప్పల ప్రభాకర్, బాలు బాలాజీ, చేవూరు శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.



## సూళ్లూరుపేటలో 423వ నేత్రదానం

సూళ్లూరుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :
సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు ఆదివారం 423వ నేత్రదానం అందింది. పట్టణంలోని అప్పన్‌వీధికి చెందిన కొండూరు సుబ్రహ్మణ్యం (84) మృతిచెందారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆయన కార్నియాలను సేకరించి నెల్లూరు మోడరన్ ఐ ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గాదేవి అలంకారంలో కట్టమీద గంగమ్మ



ఐరాల, అక్టోబర్ 22 ప్రభాతవార్త:
మండలంలోని తెల్లగుండ్లపల్లె గ్రామ సమీపంలోని వెలసిన కట్టమీదగంగమ్మ (వడ్డపాటి ముసలమ్మ)దేవస్థానంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం అమ్మవారు శ్రీదుర్గాదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. ఆలయంలో ఈనెల 15 నుండి జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు ఆలయంలో అమ్మవారికి శ్రీదుర్గాదేవి అలంకారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి మిరియం గంగనపల్లె గ్రామస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ఆలయంలో ఉదయం అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి శ్రీదుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.ఈసందర్భంగా దేవస్థానం తరపున భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## చాముండేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



పట్టణంలోని భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరి ఆలయాన్ని ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో కమిటి అధ్యక్షులు పులిరామచంద్రయ్య కమిటి సభ్యులు స్వాగతం ఏర్పాటు చేసారు. అమ్మవారిని ప్రత్యేక అలంకారం జరిపారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపిన చైర్మెన్‌ను ఆలయ కమిటి చైర్మెన్ పులిరామచంద్రయ్య అమ్మవారి తీర్థ ప్రసాదాలతో పాటు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు పిఎం చంద్ర, గౌరాబత్తిని ఈశ్వరయ్య, పులిమోహన్‌రావు, దొడ్డి పార్థసారధి, బందారు రవి, బందారు బాలసుబ్రమణ్యం అప్పిన రామమూర్తి, ఈశ్వరయ్య, తులసి, కన్నా వెంకటేశ్వర్లు, జగదీష్, హేమసుందర్, రాజా, మోహన్‌కృష్ణ, ఆలయార్చకులు కన్నా నాగయ్య, కన్నా వీరయ్య, రవిలు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో మల్లాది విష్ణు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం ఓ వైపు భక్తులు, మరో వైపు అతిథులతో కిట కిట లాడింది, దసరా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఆయుధ పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. విజయవాడ శాసనసభ్యుడు, మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్ మల్లాది వవిష్ణు కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో విజయసారధి, పిఆర్‌ఓ నాగభూషణం నాయక్, టెంపుల్ ఎఇఓ ధనపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో హైకోర్టు జడ్జి

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని అహమ్మదాబాద్ హైకోర్టు జడ్జి స్మితగోపాల్ కుటుంబసభ్యులతో భక్తి శ్రద్దలతో దర్శించుకున్నారు. ఆలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న వారికి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

## నూతన స్తంభాలు ఏర్పాటుతో సమస్య పరిష్కారం:

ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్) అక్టోబర్ 22 ప్రభాతవార్త :



ఏర్పేడు మండలం రాజుల పాళెం గ్రామ పంచాయతీలో గల డొంకమార్గంలో నిరంతర విద్యుత్ సరఫరాకు అంతరాయంగా మారిన విద్యుత్ స్థంభాలను తొలగించి కొత్త సంభాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. ఈ సమస్యను పలువురు శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి దృష్టికి తెచ్చారు. ఆయన సంబంధిత అధికారులకు దిశ దేశ నిర్దేశం చేసారు. దాంతో మండల ఇన్‌చార్జి గున్నేరు కిషోర్‌రెడ్డి సారధ్యంలో రాజుల పాళెం రమేష్, తోకల సుబ్రమణ్యం, మోరస జగదీష్ పల్లం రాజులు వారి సొంత నిధులు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా రాజుల పాళెం గ్రామస్థులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నిరంతరంగా అంతరాయ కల్గిస్తున్న విద్యుత్ సమస్య నుంచి గ్రామానికి ఉపసమనం కల్గిస్తూ శాసనసభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.

## దుర్గామాతగా పార్వతి దేవి

ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్), అక్టోబర్ 22 ప్రభాతవార్త :

మండలంలోని చిందేపల్లి గ్రామంలో వెలసిన పార్వతి సమేత సిద్దేశ్వరస్వామి ఆలయంలో తొమ్మిది



రోజులుగా దసరా సంబరాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం నవమి సందర్భంగా అమ్మవారికి దుర్గాదేవి ఆలంకారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ గంగల పూడి గిరిధర్ సారధ్యంలో నవమి సంబరాలను ఏర్పాటు చేసారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. ఆలయ వేదపండితులు విజయ్‌శర్మ సారధ్యంలో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అలాగే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సహస్రకుంకుమార్చన, అష్టోత్తర పారాయణం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాల్లో చుట్టుపక్కల పాఠశాలల విద్యార్థులు భక్తులు హాజరయ్యారు.

## మాతమ్మను దర్శించుకున్న పవిత్రారెడ్డి, రిషితారెడ్డి

తొట్టంబేడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని చిట్టత్తూరు గ్రామం అరుంధతీవాడలో వెలసి ఉన్న మాతమ్మ తల్లిని శనివారం ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి విచ్చేసి భక్తిశ్రద్దలతో దర్శించుకున్నారు. ఆమెకు గ్రామస్తులతో పాటు సర్పంచ్ కృష్ణమూర్తి, నాయకులు అల్లెయ్య పలువురు వైకాపా నాయకులు స్వాగతం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. కాగా తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి విచ్చేసి మాతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు స్థానిక తెలుగుదేశంపార్టీ యువత నాయకుడు బాలాజీరెడ్డి పలువురు తెదేపా నాయకులు స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న ఆమెకు తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టభద్రత కల్పించాలి

-మోకాళ్ళపై కనకదుర్గమ్మ కొండకు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టభద్రత కల్పించాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇర్ల రాజా శరన్నవ రాత్రుల్లో భాగంగా కనకాచలంపై వెలసి ఉన్న దుర్గాంబను దర్శించుకోవడానికి మోకాళ్ళపై మెట్లు ఎక్కి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా రాజా మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జరిగే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకి మద్దతుగా కేంద్రప్రభుత్వం సహకరించాలని ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టభద్రత కల్పించాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు రాజా తెలిపారు.

## చంద్రబాబు కోసం ఆగిన మరో గుండె!

తొట్టంబేడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :

తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు వీరభద్రయ్య గుండెపోటుతో హఠాన్మరణం చెందడం బాధాకరం అని బొజ్జల రిషితారెడ్డి అన్నారు. మండలంలోని బంగారమ్మ కాలనీకి చెందిన వీరభద్రయ్య గత 40రోజులుగా తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును కక్షపూరితంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కొనలేక జైలులో పెట్టించి ఆయన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేష్. నారాబ్రాహ్మణిలను మనోవేదనకు గురిచేసి ఏనాడూ ఇంటి గడపదాటని మహిళలను ఊరూరా తిరగడం ఎన్నో దేవుళ్ళను మొక్కడం ఆయన త్వరగా విడుదల కావాలని మొక్కుతూ ఉండే జగన్‌రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బెయిల్ నిరాకరించడంతో టీవీ చూస్తూ తీవ్ర ఆవేదనకు గురైన గుండెపోటుకు గురవడంతో గుర్తించిన కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించేలోపు మృతిచెందాడు. దీంతో విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మలు చరవాణి ద్వారా వీరభద్రయ్య కుమారుడు విజయ కుమార్‌కు సంతాపం తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు గాలి మురళీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు, మునిరాజనాయుడు, సాయినాయుడు, రాజేంద్రనాయుడు, రంగినేనిచెంచయ్యనాయుడు, ప్రకాష్‌నాయుడు, సుమతి, జయచంద్రనాయుడు, ప్రతాప్‌రెడ్డి, సురేష్, రవీంద్రనాయుడు, పూలమాలలు

## ఆమ్ ఆద్మీ పార్టీ మండల కన్వీనర్ల సమావేశం

వరదయ్యపాలెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



ఆమ్ ఆద్మీ పార్టీ సత్యవేడు నియోజకవర్గం ఏడు మండలాలు కన్వీనర్లు పార్టీ సమావేశం వరదయ్యపాలెం మండలం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పార్టీ సమావేశానికి తిరుపతి జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ కో ఆర్డినేటర్ నీరు గట్టు నగేష్, తిరుపతి జిల్లా సెక్రటరీ బొప్పన శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. పార్టీని గ్రామ స్థాయిలో, బూత్ స్థాయిలో తీసుకెళ్లాలని మండల కన్వీనర్లకు పార్టీ కార్యకర్తలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల కన్వీనర్ సంధింటి శ్రీనివాస్ రెడ్డి, బుచ్చినాయుడు కండ్రిగ మండలం కో కన్వీనర్ కుంచాల అనిల్, సినీ సీనియర్ మెకానిక్ భాషా, ప్రత్యేక ఆహ్వానితులు రవికుమార్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి వేడుకలు

వరదయ్యపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త :



శరన్నవరాత్రుల్లో భాగంగా వరదయ్యపాలెం కరుణానది పరివాహక ప్రాంతం నుండి శమీవృక్షం (జమ్మి చెట్టు) వద్ద, గణపతి పూజ, శమీవృక్షం పూజ చేసి శరన్నవరాత్రుల సందర్భంగా పూజించుకోవడం అనేది అనాది నుండి వస్తున్న ఆచారం. అష్టా దశ (18) పురాణాలలోని దేవాంగ పురాణంలో మరి కొంత ముఖ్య విషయాలును తెలుపబడిందని దేవాంగ పురోహిత అర్చక పండిత పరిషత్ పెద్దలు చెపుతూ ఉంటారు. వరదయ్యపాలెం గ్రామ యజమాని మన్నెముద్దు రాజా స్వగృహం నందు, అమ్మవారిని కొలువులో ఉంచి, గ్రామపెద్ద శెట్టి కల్లూరు బాలసుందరం ఆధ్వర్యంలో గ్రామ యజమానులు బొప్పన తిలక్ బాబు, కల్లూరు మోహన్, బొప్పన మోహన మురళి, గోదారి నాగేంద్రయ్య, పర్యవేక్షణలో గ్రామ పౌరోహితులు దొడ్డి మునికృష్ణయ్య, దొడ్డి మోహన్, బీరక ఈశ్వరయ్య, భండారు నరేంద్ర, బొప్పన మోహన్ బాబు, ఉమిటి శ్రీనివాసులుచే నిత్య పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు, మహా నైవేద్యం అమ్మవారికి సమర్పించడమైనది. బొప్పన రమేష్, మన్నెముద్దు హరి, కల్లూరి గిరినాథ్, గుత్తి త్యాగరాజు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న వారిలో బొప్పన పద్మావతమ్మ, పెన్నెం నిర్మల్ కుమార్, పృథ్వి భవరాజు శెట్టి, పివి రమేష్, అమ్మవారి భక్తులు ఉన్నారు. భండారు భూపాల్ అమ్మవారి అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణోత్సం

వరదయ్యపాలెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



వరదయ్యపాలెం హరిజన వాడలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చివరి పెరటాశి నెల పురస్కరించుకుని ఆలయ ధర్మకర్త, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేదమంత్రాల నడుమ నవవధూవరులైన శ్రీ దేవి భూ దేవి సమేత శ్రీనివాస కల్యాణోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా బొప్పన తిలక్ బాబు, విశ్రాంత గ్రామీణ బ్యాంక్ మేనేజర్ బొప్పన రమేష్, పాల్గొని గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్ల ఊరేగింపులో పాల్గొన్నారు. బాణాసంచాలు టపాసుల మోత నడుమ గ్రామ వీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. ప్రజలకు ప్రసాదాలను పంచి పెట్టారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

నాగలాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని బీరకుప్పంలో వైకాపా కన్వీనర్ అపరంజిరాజు ఆధ్వర్యంలో తిరుపతి రమాదేవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఆదివారం ఉచితవైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్లు రోగులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్య సేవలు అవసరమైన 15 మందికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యం అందించేందుకు తిరుపతికి తరలించారు. ఈసందర్భంగా అపరంజి రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉచిత వైద్య శిబిరం ద్వారావైద్య సేవలు అందించేందుకు సామాజిక భాధ్యతను కనబరుస్తున్న ఆస్పత్రి యాజమాన్యం, డాక్టర్లుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## దేదీప్యమానంగా అమ్మవారి దర్శనం

నాగలాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



మండలంలోని సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరాలయం లో శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలు వైభవోపేతంగా సాగుతున్నాయి. ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు శ్రీమగరదాంభిక అమ్మవారు ఒడిలో శ్రీపల్లి కొండేశ్వరస్వామి శయనిస్తున్న రూపంలో దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి పూజా కార్యక్రమాలకు చెన్నై టినగర్‌కి చెందిన కార్తిక్ ఉభయదాతగా వ్యవహరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో ఏవియం మునిచంద్రశేఖర్ రెడ్డి, భక్తులు పాల్గోన్నారు

## తిరుపతి అభివృద్ధికి బీజేపీ మోకాలడ్డు

-బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ప్రసాద్

తిరుపతి టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



తిరుపతి అభివృద్ధికి తితిదే వార్షిక ఆదాయం నుంచి ఒక శాతం నిధులను కేటాయిస్తూ పాలక మండలి తీసుకున్న నిర్ణయాన్ని బిజేపి, విశ్వహిందు పరిషత్ రాష్ట్ర వ్యాప్త నిరస నలు చేస్తామని అడ్డు చెప్ప దంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రతిపాదను తోసిపుచ్చింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధి పై తితిదే పాలకమండలి నిర్ణయాన్ని బిజేపి అడ్డు చెప్పడం ప్రభుత్వం వెనక్కి తగ్గడంతో బిజేపికి చిత్తశుద్ధి లేదని, రాజకీయ కోణంతో చూస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేప్పట్టవల్సిన వాటిపై దృష్టిపెట్టకుండా కేవలం తిరుపతి అభివృద్ధికి తితిదే నిధులు వస్తే ఎక్కడ తమకు ఇబ్బంది వస్తుందని గ్రహించి అడ్డు చెప్పడం సబబుకాదని అన్నారు. తిరుమలపై బిజేపి కేంద్ర ప్రభుత్వం విధించే జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

## అయిగిరి నందిని..విశ్వవినోదిని..

శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అమ్మవారి ఆలయాలు వివిధ రూపాల్లో తొమ్మిదిరోజుల పాటు దర్శనమిస్తారు. ఈనేపధ్యంలో పలువురు మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని నిమ్మకాయదీపాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటున్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని కొత్తపేటలో నివాసం ఉంటున్న చిన్నారి అనన్య ఆదివారం దుర్గాదేవి, మహిషాసురమర్ధిని అలంకరణలో ఎంతో చక్కగా అలంకరించుకుని అమ్మవారికి పూజలు చేస్తూండడం అందరినీ ఆకట్టుకుంటోంది. చేతిలో త్రిశూలంతో అమ్మవారుగా అలంకరించుకోవడంతోప ఆటు అమ్మవారి శాంతస్వరూపం, ఉగ్రరూపం తదితర రూపాల్లో చిన్నారి అనన్య అలంకరణ ఆకట్టుకుంది.

## నేడు శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శ్రీరామకోటి విజయోత్సవం

తిరుపతి టౌన్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :

తిరుపతిలోని శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయంలో అక్టోబరు 23న సోమవారం ఉదయం 10 గంటలకు శ్రీరామకోటి విజయోత్సవం జరుగనుంది. భక్తులు ఇక్కడి ఆలయంలో గానీ, ఇళ్ల వద్దగానీ సంవత్సర కాలంలో రాసిన శ్రీ రామకోటి పుస్తకాలను శ్రీరామకోటి స్థూపంలో నిక్షిప్తం చేయడాన్ని శ్రీరామకోటి విజయోత్సవంగా ప్రతి సంవత్సరం విజయదశమినాడు నిర్వహించడం సంప్రదాయమన్నారు. ఈ సందర్భంగా శ్రీరామనామ కోటి పుస్తకాలను శ్రీ కోదండరామస్వామి వారి ఆలయం నుండి నాలుగు మాడవీధుల్లో ఊరేగింపుగా వెళ్లి దొడ్డాపురం వీధి, గాంధీరోడ్డు, ప్రకాశం రోడ్డు, మహతి కళాక్షేత్రం మీదుగా శ్రీరామచంద్ర పుష్కరిణికి చేరుకుంటారు. అక్కడున్న శ్రీ రామకోటి స్థూపంలో శ్రీరామనామ కోట పుస్తకాలను నిక్షిప్తం చేస్తారు.

# తిరుపతి డివిజన్

## శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకరణ చాముండేశ్వరి దేవి

తిరుపతిరూరల్, అక్టోబర్22 ప్రభాతవార్త:



దేవి శర్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తుమ్మలగుంట శ్రీశక్తి చాముండేశ్వరిదేవి ఆదివారం శ్రీమహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శర్నవరాత్రి ఉత్సవాలు శ్రీశక్తి చాముండేశ్వరిదేవి ఆలయంలో వైభవంగా నిర్వహిస్తున్న సంగతి తెల్సిందే. ఆదివారం మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బిరుదాల వేణుగోపాల్‌రెడ్డి, బిరుదాల భాస్కర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి ఉభయదాతలు పాల్గొన్నారు.

## 26 నుంచి బస్సు యాత్ర

నగరి, అక్టోబరు 22 ప్రభాతవార్త:



వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ఈ నెల 26 నుంచి సామాజిక న్యాయ బస్సు యాత్ర ప్రారంభమవుతుందని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. చిత్తూరులో ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, చిత్తూరు జిల్లాల శాసన సభ్యులు ఎమ్మెల్సీ, ఎంపీలు వారితో పాటు మంత్రి రోజా సోదరులు రామ్‌ప్రసాద్‌రెడ్డి కలసి ఆదివారం సమీక్షసమావేశం నిర్వహించారు. జిల్లాలో నవంబరు 2 నుంచి బస్సుయాత్ర కొనసాగుతుందని, కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లాలో 7 సీట్లు వైసీపీనే గెలుస్తుందని తెలిపారు.

## కామాక్షి అలంకరణలో శ్రీ ద్రౌపదీదేవి

పుత్తూరురూరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణం పలు గ్రామీణ ప్రాంతాల్లోని పలు ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శ్రీ ద్రౌపదీదేవి అమ్మవారిని కామాక్షి దేవి అలంకరణ, శ్రీ నాగాలమ్మ దేవాలయంలో మానసాదేవి అమ్మవారిని శ్రీ గజలక్ష్మి అలంకరణ, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉత్సవ విగ్రహానికి అష్టభుజ దుర్గా అలంకరణ మూలవర్లకు రజిత కవచలంకరణ అలాగే ఆలయంలో ప్రత్యేక హోమాలు కూడా నిర్వహించారు. శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలో కామాక్షి దేవిని కామాక్షి అలంకరణ, గ్రామదేవత ఆరేటమ్మను శ్రీ రాజరాజేశ్వరి అలంకరణ శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో బాబాను దుర్గాదేవి అలంకరణగా అలంకరించారు. మండల పరిధిలోని ఎగువ కనకంపాళెం గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. శ్రీవల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పంచామృతాభిషేకాలు ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అలాగే ఆలయ ఆవరణలో ఆలయ ఆవరణలో వేద పండితులచే చండీ హోమం కార్యక్రమం నిర్వహించారు. భక్తులు మంగళ హారతులు ఇచ్చి పూజలు చేశారు.

## కంటి ఆపరేషన్లకు 52 మంది ఎంపిక

వడమాలపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త:

తిరుపతి అరవింద కంటి ఆస్పత్రి వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 52 మంది ఆపరేషన్లకు ఎంపికైనట్లు సీహెచ్‌వో పురుషోత్తంరెడ్డి తెలిపారు. ఆదివారం వడమాలపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఇందులో 175 మందిని పరీక్షించిన వైద్యులు 60 మందికి కంటి అద్దాలు, 52 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్లకు ఎంపికైన వారిని అరవింద ఆస్పత్రి వారే వారి వాహనంలో తీసుకెళ్లి సర్జరీ అనంతరం తిరిగి తీసుకొచ్చి వడమాలపేటలో దించుతారని పీఆర్‌వో గౌరీశంకర్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు లహరి, ప్రియాంక, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కామాక్షాంభిగా..సరస్వతీగా అవనాక్షమ్మ



నారాయణవనం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :

మండలంలోని అన్ని అమ్మవారి ఆలయాల్లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు ఆదివారం అమ్మవార్లు వివిధ రకాల రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అరణ్యంకండ్రిగ పంచాయతీ పరిధి కైలాసనాధకోనలో వెలసిన కామాక్షాంభిగా అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగ ంగా ఉదయం దుర్గాదేవి అలంకరణలో కామాక్షాంభిగా అమ్మవారు దర్శనమిచ్చారు. అంతకుముందు ఆలయాన్ని శుద్ధి చేసిన తర్వాత అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకున్నారు. ఈ కార క్రమాల్లో టిటిడి ఎఇఓ పార్థసారధి, సూపరింటెండెంట్ ఏకాంబరం, సివిల్ ఎఇఇ గురుప్రసాద్, ఆలయ పర్యవేక్షకులు నాగరాజు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ భరత్, కోన ఎండోమెంట్ ఇఓ కృష్ణనాయక్, ఛైర్మన్ ఇ సుబ్రమణ్యంయాదవ్, అర్చకులు పాల్గొన్నారు.

## కల్వర్టును ఢీ కొట్టిన కారు .. ఇద్దరు మృతి

చంద్రగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



కారు కల్వర్టును ఢీకొట్టిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరు గాయపడిన ఘటన ఆదివారం కోదండ రామాపురం వద్ద చోటు చేసుకున్నది. వివరాల్లోకెళితే.. చిత్తూరు, కొండమిట్టకు చెందిన శ్రీను 30), ఈర్షద్ (29) కారులో తిరుపతికి వచ్చి తిరిగి చిత్తూరుకు బయలుదేరారు. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి కోదండ రామాపురం వద్ద కారు అదుపుతప్పి కల్వర్టును వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలపాలైన ఈర్షద్‌ను, డ్రైవర్ ప్రభాకర్‌ను తిరుపతి రుయాకు తరలించారు. ఆసుప్రతిలో చికిత్స పొందుతూ శీను తుది శ్వాస విడిచారు. చంద్రగిరి ఎస్ఐ హిమబింధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చంద్రగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఏ.రంగంపేట జడ్పీ హైస్కూల్లో చోటు చేసుకున్నది. 1991-92 పదవ తరగతి బ్యాచ్ మూడు దశాబ్దాల సుధీర్ఘ విరామ అనంతరం కలసిన నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుని ఆత్మీయ ఆలింగనాలతో ఒకనొకరు పలకరించుకున్నారు. వివిధ ప్రాంతాలలో, దేశాలలో స్థిరపడిన స్నేహితులంతా కలసి తమ జీవన స్థితిగతులను పంచుకున్నారు. ఈ క్రమంలో నాటి గురువులకు పాదాభివందనాలర్పించి ఆశీస్సులు అందుకున్నారు.

# వైభవంగా శ్రీకళ్యాణ వెంకన్న రథోత్సవం

**తిరుపతిరూరల్, అక్టోబర్22 ప్రభాతవార్త:** తుమ్మలగుంట శ్రీకళ్యాణ వెంకటేశ్వర స్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామిని ప్రాత:కాల సమయంలో సుప్రభాతంతో మేల్కొలిపి దైనందిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీవారి ఉత్సవమూర్తులను అలంకార మండపానికి వేంచేపు చేసి, రథంపై కొలువు దీర్చారు. బ్రహ్మరథంపై కొలువు దీరిన శ్రీ భూసమేత మలయప్పస్వామి భక్తులకు అభయం ఇచ్చారు. భక్తులు గోవింద నామ స్మరణలతో శ్రీవారి బ్రహ్మరథం ముందుకు కదిలింది. ఆలయ మాఢ వీధుల్లో రథంపై చల్లి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు స్వామి ఆశీస్సులైన బ్రహ్మరథానికి ప్రత్యేక పూజలు చేసారు. మాఢ వీధుల్లో కదలిన శ్రీవారి బ్రహ్మరథానికి ముందు భజన బృందాలు భక్తులను ఎంతో అలరించాయి.

**అశ్వ వాహనంపై కల్కి అవతారంలో :**

శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదింఆదివారం రాత్రి స్వామి అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. దుష్ట శిక్షణ శిష్ట రక్షణకై అవతరించిన కల్కి



అవతారంలో అశ్వవాహనంపై నుంచి భక్తులను కటాక్షించారు.

## కరుణించుతల్లీ..కనకదుర్గమ్మా..

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈసందర్భంగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన జ్ఞానప్రసూనాంబికాదేవి అమ్మవారు బొమ్మలకొలువులో సిద్ధిధాత్రిగా దర్శనం ఇవ్వగా ఏడుగంగమ్మల అమ్మవారు శ్రీమహాగౌరిదేవిగా, ముత్యాలమ్మ అమ్మవారు దుర్గాదేవిగా, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన కనకుదుర్గాదేవి అమ్మవారు శ్రీమహాదుర్గాదేవిగా దర్శనం ఇచ్చారు. ఇక పివిరోడ్డులో వెలసి ఉన్న అంకాళమ్మ అమ్మవారు గాజుల అలంకారంలో లక్ష్మిదేవిగా దర్శనం ఇచ్చారు. ఇక భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరిదేవి అమ్మవారు మహిషాసురమర్ధినిదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

## ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా...

రాకుంటే అధికారుల దృష్టికి తీసుకురండి!

ఎంఎల్ఏ బియ్యపు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



జగనన్న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సంక్షేమానికి పథకాలు రూపొందించి అందిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుతున్నాయా? అని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రజలను అడుగుతూ గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమాల్లో ప్రశ్నిస్తున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మీ ప్రభుత్వం,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లో తీసుకెళుతున్నామన్నారు. ఎవరైనా అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందకుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంఎల్ఏ ఇంటింటిలో వివరిస్తున్నారు. మీ సమస్యలు పరిష్కారానికి జగనన్న వాలంటీర్లను నియమించింది,అలాగే సచివాలయ వ్యవస్థనుతీసుకొచ్చారు. గృహసారథులును నియమించారన్నారు. ప్రజలకు సత్వర సహాయ కార్యక్రమాలు అందించటానికే ప్రభుత్వం సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిందన్నారు.

అందరికి అందుబాటులో ఉన్నాను. శ్రీకాళహస్తి ప్రజలకు గత ఎన్నికల్లోతాను ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఎల్లవేళల్లో అందుబాటులో ఉంటూ సహాయ సహాకారాలు అందిస్తున్నామని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి వివరించారు.గత ఎన్నికల్లో తాను గెలిస్తే బెంగుళూరుకు వెళ్తామని ప్రచారం చేసారు.కానీ కరోనాకాలంలో కూడా తాను ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించామన్నారు.నిరుపేదలకు సహాయ సహకారాలు అందించామన్నారు.తాను మాటలు చెప్పి తప్పించుకుని తిరిగే వాడిని కాదు. ప్రజలు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సహాయ సహాకారాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలు, పెన్షన్లు అందిస్తున్నామన్నారు.ఇక మున్సిపాలిటి పరిధిలో సమస్యల పరిష్కారానికి అధికారులు అందుబాటులో ఉంటారన్నారు.జవాబుదారి తనంతో వ్యవహారించే కమిషనర్ రమేష్‌బాబు ఉన్నారు. పట్టణ అభివృద్ధికి పుష్కలంగా ప్రభుత్వం నిధులు అందిస్తుందన్నారు. 9వ వార్డులోని యానాది సెంటర్,పివి రోడ్డు, హరహరబావి,ఫైర్ స్టేషన్, బ్రాహ్మణ వీధి, గాండ్ల వీధి, శీతలాంబ గుడిలో పర్యటించారు. ఈ వార్డుల్లో ప్రజలు శాసనసభ్యునికి బ్రహ్మరథం పట్టారు. స్వాగతం పలికారు.ఈ కార్యక్రమాల్లో జనార్ధన్‌రావు జె.పవార్, మాజీ మున్సిపల్ చైర్మెన్లు మ్యాగీక్లారా, ముత్యాల పార్థసారథిలు హాజరయ్యారు. కార్యక్రమాలను రామచంద్రారెడ్డి, అల్తాఫ్,రఘునాయుడు, పాలమంగళం రవి,గఫూర్,బాబులు ఏర్పాటు చేయగా ఆ ప్రాంతానికి చెందిన పవన్,శోభ నాయుడు, ఆర్కాట్ శేఖర్, మునిలక్ష్మీ, మాధవి, ప్రమీలమ్మ, మస్తాని, ధనలక్ష్మీ,బుల్లెట్ శ్యాం,హరినాయుడు, శివకుమార్ యాదవ్,గోరా, పఠాన్ ఫరీద్‌ఖాన్,సాగిరాబీ, రుషేంద్రమణి, షర్మిల ఠాగూర్,చిలకా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రికి శివయ్య ప్రసాదాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



శ్రీకాళహస్తీశ్వరుని తీర్థ ప్రసాదాలను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు అందజేసారు. విజయవాడ ఆలయంలో జరుగుతున్న దసరా సంబరాల సందర్భంగా శివయ్య ఆలయం నుంచి సారెను అందజేసారు. తరువాత వారు మంత్రి కొట్టు సత్యనారాయణ కార్యాలయంలో కలసి తీర్థ ప్రసాదాలను,శేష వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమాల్లో పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ,ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, శ్రీదేవి, శోభాగౌడ్, పార్టీ ప్రముఖులు కొండూరు నంద, ఎన్‌వియస్‌రాజు, వెంకట సుబ్బయ్య, గోపిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరీ అలంకరణలో ఎల్లమ్మ

**చంద్రగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**

చంద్రగిరి గ్రామదేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారు ఆదివారం శ్రీ రాజరాజేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. సత్యప్రమాణాలకు నెలవై కొలువుదీరిన శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వారి దేవీ నవరాత్రి మహోత్సవాలను ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డి, పాలక మండలి, ఈఓ సిఆర్.తిమ్మారెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ఉత్సవాలలో అమ్మవారి వాహన సేవలను రద్దు చేసి ఆలయంలో ఊంజల్ సేవ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం సాయంత్రం 7 గంటలకు అమ్మవారి ఉత్సవమూర్తిని ఆలయ అర్చకులు నూరి స్వామి వివిధ రకాల సుగంధ భరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో శ్రీరాజరాజేశ్వరీ అలంకరణలో తీర్చిదిద్ది ఊంజల్‌పై అధిష్టింపజేశారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు నడుమ భక్తుల భజనలతో అమ్మవారు ఊంజల్‌పై సేదదీరారు.

## దుర్గాదేవి అలంకరణలో శారద దేవి

**రామచంద్రాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



దుర్గాదేవి అలంకరణలో శారద దేవి ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పూజ్యశ్రీ ప్రతాప్ స్వామీజీ అమ్మవారికి వివిధ రకాల సుగంధద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. తదుపరి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో అమ్మవారిని విశేష అలంకరణలో తీర్చిదిద్దారు. అనంతరం పరమాల, పరమాల అరుందతివాడ, మిట్టకండ్రిగ, కుప్పం, కుప్పం హరిజన వాడలలో అమ్మవారి వాహన సేవ నిర్వహించారు. ఈ క్రమంలో మహిళలు అమ్మవారికి కర్పూర హారతులతో నారికేళనీరాజనాలర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## అంగరంగ వైభవంగా చండీయాగం

**రేణిగుంట, అక్టోబరు 22 ప్రభాతవార్త:**



రేణిగుంట మండలం గాజులమం డ్యం శ్రీ కామాక్షి సమేత మూలస్థా నే శ్వరస్వామి ఆలయ యాగశాల లో దసరా నవరాత్రులను ఉత్సవా ల్లో భాగంగా ఆదివారం చండీ యాగం వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకుడు జువ్వల ధనంజయరెడ్డి ఆధ్వర్యంలో డా. పెన్నాకృష్ణ ప్రశాంతి, డా. హరినాథ్‌రెడ్డి, వారి కుమార్తె హరిత, కుమారుడు నూతన సాయి ప్రణీత్‌లు ఉభయ దారులుగా వ్యవహరించారు. వేద పండితులు యాగాన్ని శాస్త్రక్తంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి జరుగుతున్న విశేష కార్యక్రమాల్లో భాగంగా దుర్గాష్టమి పురస్కరించుకుని కీర్తి శేషులు వెంకట రమణారెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి పార్వతి ఉభయ దాతగా దేవాలయ పూజారి చేత శ్రీ కామాక్షి అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిపించారు. యువ నేత జగదీష్‌రెడ్డి, పెద్దసంఖ్యలో భక్తులు యాగాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరమ్మకు అండగా నిలుద్దాం..!

-25న అగరాల వద్ద "నిజం గెలవాలి" సభ

-టిడిపి ఎంఎల్ఏ అభ్యర్ధి పులివర్తి నాని

**చంద్రగిరి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి "నిజం గెలవాలి" కార్యక్రమానికి అండగా నిలద్దామని టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. అగరాల సమీపంలో దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో సభ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించి, ఆ మేరకు భూమి పూజ నిర్వహించి, జెసిబితో భూమిని చదును చేసే పనులను ప్రారంభించారు. ఈ నెల 24న నారా భువనేశ్వరి తిరుమల శ్రీవారి దర్శనం ముగించుకుని నారావారిపల్లికి చేరుకుంటాని అన్నారు. 25న నారావారిపల్లిలోని తన అత్తమామ సమాధుల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కులదైవం నాగాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం "నిజం గెలవాలి" కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. అక్కడినుండి బహిరంగ సభకు బయలుదేరి వస్తారని అన్నారు. రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి మరకలేని చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయించిన జగన్ రాక్షస ఆనందం పొందుతున్నట్లు దుయ్యబట్టారు. వైసిపి ప్రభుత్వానికి తగిన గనపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైనందున నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి హేమాంబరధర రావు, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు దొరస్వామి నాయుడు, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, నాయకులు పులికంటి మోహన్ రెడ్డి, ఏజి పల్లి బాల, సక్కుర్ ధనంజయ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగింపుకు...చేరుకున్న బ్రహ్మోత్సవాలు

-నేడు "చక్రస్నానమహోత్సవం"





**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల మధ్య తిరుమలగిరుల్లో అంగరంగవైభవంగా జరిగిన నవరాత్రి బ్రహ్మోత్సవ వైభవం సోమవారం ఉదయంతో ముగింపుకుచేరుకుంటుంది. బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నాన మహోత్సవం నిర్వహించడం పరిపాటి. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న స్వామిపుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుండి 9గంటల మధ్య ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. యజ్ఞాంతంలో ఆచరింపబడే అవభృథస్నానమే చక్రస్నాన మహోత్సవం. తొమ్మిదిరోజులు ఒక యజ్ఞంగా బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం ముందు శ్రీమలయప్పస్వామివారికి ఉభయదేవేరులకు పాలు,పెరుగు, నెయ్యి,తేనె కొబ్బరిజలం ఇత్యాది పవిత్రసుగంధ ద్రవ్యాలతో తిరుమంజనం నిర్వహిస్తారు. చక్రస్నా సమయంలో భక్తులు,అర్చకులు, అధికారులు అందరూ పవిత్ర పుణ్యస్నానం చేస్తారు. కాగా చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని, భద్రతా పరంగా ఇబ్బందులు లేకుండా భద్రతా సిబ్బందితోబాటు ఎన్‌డిఆర్ఎఫ్, సిబ్బంది, గజ ఈతగాళ్ళు అందుబాటులో ఉండేలా చూడాలని జెఇఒ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. పుష్కరిణిప్రాంతంలో ఏర్పాట్లును ఆదివారం సాయంత్రం పరిశీలించారు.

## బ్రహ్మోత్సవాల వేళ

గోవిందుని సేవలో గవర్నర్ దంపతులు

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:**



శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్స వాల వేళ ఆదివారం ఉదయం రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కుటుంబంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఆలయంవెలుపల టిటిడి అధికారులతో గవర్నర్ దంపతులు ఫోటోదిగడం ప్రత్యేకత.

## దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

**అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



కోట మండలం గూడలి గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఎనిమిదో రోజూ ఆదివారం దుర్గాష్టమి సందర్భంగా చాముండేశ్వరీ దేవీ దుర్గా దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు.లోక కంఠకుడైన దుర్గమాసురుడు అనే రాక్షసుడిని సంహరించి దుర్గతులను పోగొట్టి.. దుర్గ గా వెలుగొందింది. దుర్గమాసురుడిని వధించిన తర్వాత కీలాద్రి పై స్వయంగా అమ్మవారు ఆవిర్భవించింది. అనంతరం అమ్మ వారికి పంచామృత అభేషేకం కుంకుమార్చన పూజ జరుగుతుందన్నారు

## దుర్గాదేవిగా విజయదుర్గ అమ్మవారు

**గూడూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



గూడూరు పట్టణంలోని పటేల్ వీధిలో ఉన్న శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉప పీఠం నందు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ప్రతి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గూడూరు పట్టణంలోని శ్రీ సాయి సత్సంగ నిలయం విజయదుర్గ ఉప పీఠం నందు అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నిర్వాహకులు కోటా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో చండీ హోమం మహ పూర్ణాహుతి వైభవంగా నిర్వహించారు. విజయదశమి సందర్భంగా 23వ తేదీ సోమవారం రాత్రి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్న నిర్వాహకులు తెలిపారు.

## జయజయహే మహిషాసుర మర్ధిని...!!

**బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 22 ప్రభాతవార్త**



అసుర సంహారిణీ మహిషాసుర మర్ధినిగా బోయకొండ గంగమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ప్రముఖ శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా శరవన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మలనుగన్న గంగమ్మ చెడును అంతమొందించి మంచిని స్థాపించే క్రమంలో మహిషాసుర మర్ధినీదేవిగా అలరించింది. కొండ దినం కావడంతో రాష్ట్రంతోపాటు కర్ణాటక, తమిళనాడుల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి దసరా మహోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకొన్నారు. ఉదాయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఉభయదారుల ఆధ్వర్యంలో గణపతి, చండీహోమాలను నిర్వహించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. మదనపల్లికి చెందిన అన్నమయ్య జిల్లా డిపిఓ ధనలక్ష్మీ, శివప్రసాద్, చిక్‌బళ్ళాపూర్ రాఘవేంద్ర, మమత, పుంగనూరు రాధాదేవి, మహేంద్ర, ఇందిరాదేవీ, ఓంప్రకాష్, పులిచర్ల జ్యోతి, హేమసుందర్‌రెడ్డిలు ఉభయ దారులుగా వ్యవహరించారు. వారికి ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళి, ధర్మకర్తల మండలి సభ్యులు అమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించి, గౌరవించారు.

## శ్రీబాల త్రిపురసుందరి దేవిగా మరగదాంభిగా

**కాణిపాకం, అక్టోబర్ 22 ప్రభాతవార్త:**



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామి వారి దేవస్థానంలో అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంఠేశ్వరాలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదో రోజు ఆదివారం మరగదాంభిగా అమ్మవారు శ్రీబాల త్రిపురసుందరి దేవిగా అలంకృతులై భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. గతనెల 15 నుండి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న విషయం విధితమే. ఈమేరకు ఆదివారం అమ్మవారికి బాల త్రిపురసుందరి దేవి అలంకారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ఉప ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం అర్చకులు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలను నిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించగా రాత్రి అలంకరించిన ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళ వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## మహాగౌరి అలంకరణలో "అష్టమ దుర్గ"

వైభవంగా "ఉగ్రప్రత్యంగిరాదేవత" నవరాత్రి ఉత్సవాలు

**చంద్రగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:**



తొండవాడ గ్రామ పంచాయతీ పరిధిలో వెలసియున్న శ్రీ ఉగ్రప్రత్యంగిరాదేవతా పీఠంలో దేవీ నవరాత్రి మహోత్స వాలను పురస్కరించుకుని ఆదివారం అమ్మవారు మహాగౌరి అలంకరణలో అష్టమ దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పీఠాధిపతి సూరి స్వామి ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు అమ్మవారికి అభిషేకం నిర్వహించి, విశేష అలంకరణ గావించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు అమ్మవారి సన్నిధిలో మహాగౌరి హోమం, చండి హోమం జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.

## మహిషాసుర మర్ధిని అలంకారంలో కన్యకాపరమేశ్వరి

**వడమాలపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త:**



నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా వాసవీదేవి మహిషాసుర మర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం విఘ్నేశ్వరపూజ, అగ్నిహోమం అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం మహిళలు లలితా సహస్ర నామ కుంకుమార్చన చేశారు. రాత్రి అమ్మవారిని మహిషాసుర మర్ధిని రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మా భర్తలు ప్రాణాలు దేశ సేవాకు అర్పించారు!

-కానీ మా కుటుంబాలను విస్మరించారు

-అమరవీరుల కుటంబ సభ్యులు కన్నీ పర్వం

**వెంకటగిరిరూరల్,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** మా భర్తలు విధి నిర్వహణలో దేశ సేవా కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా సంఘవిద్రోహులతో పోరాడి వీర మరణం పోంది అమర వీరులు అయ్యారు కానీ మా కుటుంబా లను మాత్రం ప్రభుత్వం కానీ బెటాలియన్ అధికారులు పట్టించుకోలేదని కన్నీ పర్వం చెందారు. జిల్లా వెంకటగిరి మండలం వల్లివేడు గ్రామ పంచాయతీ లోని తొమ్మిదోవ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌కు చెందిన 9 మంది బెటాలియన్ సిబ్బంది 1994నవంబర్ 29 తేదిన వరంగల్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎ బాలరామయ్య,కె పురుషోత్తం,యం లాజరస్,పి చంద్రహస్,వై సుబ్బరెడ్డి, డివి రమణయ్య,ఎన్ మల్లికార్జున్,సిహెచ్‌వి లింగం,కె హనుమన్‌నాయక్‌లు వీర మరణం పోందినారు.అయితే వీరిలో కొన్ని కుటుంబాలకు మాత్రం గత కొద్ది సంవత్సరాలు క్రితం 9వ బెటాలియన్



కమాండెంట్‌గా పని చేస్తున్న నాగూర్‌రెడ్డి ప్రత్యేక చోరవ తీసుకోని బెటాలియన్ ఉన్నతాధికారులతో మాట్లడి ఇళ్ళ స్థలాలు,ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని బాదితులు తెలియ జేశారు.అయితే పిసి నెంబర్ 430 సిహెచ్‌వి లింగం,పిసి నెంబర్ 167 కె.పురుషోత్తం,పిసి హనుమాన్ నాయక్ కుటుంబాలకు ఇంత వరకు ఉద్యోగాలు కానీ ఇళ్ళ స్థలం కాని మంజూరు చేయక పోవడం దారుణం అని తోటి వారు ఆవేదనవ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 అమరవీరుల దినోత్సవం రోజు బెటాలియన్ కు పిలిచి మీ సమస్యలు అన్ని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తాం అంటు కన్నీరు తుడుస్తున్నరే తప్ప అచరణ సాధ్యం కావడం లేదని బాదితులు కన్నీ పర్వవంతం అవుతున్నారు.ఇప్పటి కైన రాష్ట్ర బెటాలియన్ అధికారులు చోరవ తీసుకోని అమర వీరులు కుటుంబ సభ్యుల కుటుంబాలను అదుకోవల్సి అవసరం ఎంతైన ఉందని బెటాలియన్ సిబ్బంది అంటున్నారు.